



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

ప్రాధాన్యత అంశాలపై దృష్టి సారించాలి

కలెక్టర్ ఎమ్.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని మరింత వేగవంతంగా పూర్తి చేసే బాధ్యతను తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఎమ్.గౌతమి సూచించారు. జగనన్నకు చెబుదాం, గడప గడపకూ మన ప్రభుత్వంతో పాటు జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి బుధవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎమ్.గౌతమి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్, జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా స్పెషల్ ఆఫీసర్ హెచ్.అరుణ్ కుమార్, ఎస్పీ శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌లు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అధికారులు తీసుకోవాల్సిన చర్యలు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం 1902 ద్వారా వచ్చే ఫిర్యాదులను పారదర్శకంగా ప్రజల్లో సంతృప్తికర స్థాయి పెరిగేలా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంపై అలసత్వం వీడాలన్నారు. బాధితుల సమస్యలు పరిష్కరించలేని పోతే ఎందువల్ల పరిష్కరించలేకపోయామో అర్జీదారునికి స్పష్టంగా తెలపాలన్నారు. కనీసం 5 మంది ఫిర్యాదుదారులతో వ్యక్తిగతంగా ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖ ల అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలు వంద పూర్తిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలన్నారు. రీ సర్వే పనులు వేగవంతం చేయాలన్నారు. కాగ సమావేశానికి ఇరిగేషన్ శాఖ అధికారులు గైర్హాజరు అవడంపట్ల కలెక్టర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు తన అనుమతి లేనిదే జిల్లా కేంద్రాన్ని వదిలి వెళ్లరాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, సిపిఒ ప్రేమచంద్ర, డిప్యూటీ సీఈవో అమరనాథ్, డిపిఒ ప్రభాకర్‌తో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాస్టార్ల పిల్లలు... మెరిశారు..!

◆ ఎపి ఇఎపి సెట్‌లో అద్భుత ప్రతిభ
◆ జిల్లాలో వచ్చిన మూడు ప్రధాన ర్యాంకులూ ఉపాధ్యాయుల పిల్లలవే..
◆ ఇంజినీరింగ్‌లో పలు ర్యాంకులు కైవసం



విజయవాడలో ఎపి ఈఏపీ సెట్ ఫలితాలను విడుదల చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, చిత్రంలో అనంతపురం జెఎన్‌టియు విసి రంగజనార్దన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఎపి ఇఎపిసెట్ పరీక్షా ఫలితాల్లో బడిపంతుల పిల్లలు అద్భుత ర్యాంకులు సాధించి మెరిశారు. ఉపాధ్యాయుల పిల్లలకు ప్రధానమైన ర్యాంకులొచ్చాయి. ఇంజినీరింగ్‌లో జిల్లా మొదటి ర్యాంకు, అగ్రికల్చర్‌లో రెండు ప్రధాన ర్యాంకులు ఉపాధ్యాయుల పిల్లలే ఉండటం గమనార్హం.

బాలికలదే హవా

ఇంజినీరింగ్ విభాగంలో జిల్లాల వారీగా చూసినప్పుడు బాలికలే మెరుగైన ఫలితాలు సాధించారు. అనంతపురం, సత్యసాయి జిల్లా కలిపి ఇంజినీరింగ్ 11812 మంది హాజరయ్యారు. ఇందులో 8590 మంది క్వాలిఫై అయ్యారు. 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 6252 మంది హాజరయ్యారు. 4451 మంది ఉత్తీర్ణత సాధించారు. 71 శాతం క్వాలిఫై అయ్యారు. 5560 మంది బాలికలు హాజరయ్యారు. 4139 మంది క్వాలిఫై సాధించిన వారిలోనున్నారు. 74 శాతం మంది ఇంజినీరింగ్‌లో క్వాలిఫై అయ్యారు. అగ్రికల్చర్ విభాగంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 4935 పరీక్ష రాశారు. ఇందులో 4269 మంది క్వాలిఫై అయ్యారు. అనంతపురం జిల్లాలో 1305 మంది పరీక్ష రాశారు. ఇందులో 1128 మంది క్వాలిఫై అయ్యారు. 3214 మంది బాలికలు పరీక్ష రాయగా 2756 మంది క్వాలిఫై సాధించారు. సత్యసాయి జిల్లాలో బాలురు 98 మంది హాజరై 91 మంది క్వాలిఫై అయ్యారు. 325 మంది బాలికలు హాజరై 303 మంది క్వాలిఫై అయ్యారు.

ఇంజినీరింగులో 500 లోపు పది ర్యాంకులు

ఎపి ఇఎపిసెట్‌లో 500 ర్యాంకులోపు పది మంది ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యార్థులున్నారు. అనంతపురం నగరంలోని రామచంద్రనగర్‌కు చెందిన మేడాపురం లక్ష్మీనరసింహ మాధవ భరద్వాజ్‌కు రాష్ట్ర స్థాయి ఎనిమిదవ ర్యాంకు సాధించారు. తాడిపత్రి జెకె స్ట్రీట్‌కు చెందిన పొన్నతోట ప్రమోద కుమార్‌రెడ్డికి 28వ ర్యాంకు, ఆర్‌కె.నగర్‌కు చెందిన సొదుం లేఖనాకు 49వ ర్యాంకు, అనంతపురం నగరంలోని అశోక్ నగరకు చిలంకూరు కుందన్ సాయికి 76వ ర్యాంకు, ఒబిఆర్ కాలనీకి చెందిన సురం సాయి సృష్టిరెడ్డికి 159వ ర్యాంకు, అంబటి రోషిత్ అభిరాంకు 217వ ర్యాంకు భూపతి నిఖిల్ అగ్నిహోత్రికి 325వ ర్యాంకు, నీలారెడ్డి యశో శ్రీకర్‌ఆదిత్యరెడ్డికి 396వ ర్యాంకు, శీలం మైత్రేష్ బాబుకు 414వ ర్యాంకు, మట్టూరు అరుణ్ సుజిత్‌కు 422వ ర్యాంకు వచ్చింది. ఇక అగ్రికల్చర్‌లో 300 లోపే పది ర్యాంకులొచ్చాయి. అనంతపురం నగరంలోని జార్జిపేట్‌కు చెందిన జెరిపోతుల శ్రీవాత్సవరెడ్డికి 20వ ర్యాంకు వచ్చింది. కదిరి పట్టణంలోని అడపాల వీధిలో షేక్ ఫైజా సమీన్‌కు 30వ ర్యాంకు వచ్చింది. అనంతపురం నగరంలోని లేపాక్షినగర్‌లో ఉంటున్న గంధమనేని గిరి వాత్సవ్, కంబదూరు విద్యా బోధితకు 62వ ర్యాంకు, ధనకొండ చైతన్య 141వ ర్యాంకు జగ్గది బోడేద్దుల 176వ ర్యాంకు, గొల్ల జయవర్ధన 198వ ర్యాంకు, కమ్మర త్రివేద్ 206వ ర్యాంకు, ఎస్ ప్రవీణ్‌కు 252వ ర్యాంకు, తడల తరుణ్ 254వ ర్యాంకు వచ్చింది.

బడిపంతుల పిల్లలే...



మేడాపురం లక్ష్మీ నరసింహ మాధవ భరద్వాజ్ (రాష్ట్ర 8వ ర్యాంకు)

రాష్ట్ర స్థాయి ఇంజినీరింగ్ టెస్టు (ఎపి ఇఎపిసెట్)లో బడిపంతుల పిల్లలకు మెరుగైన ర్యాంకులు వచ్చాయి. ఇంజినీరింగ్ విభాగంలో అనంతపురం నగరంలోని రామచంద్రనగర్‌లో ఉంటున్న మేడాపురం లక్ష్మీ నరసింహ మాధవ భరద్వాజ్‌కు రాష్ట్ర స్థాయి 8వ ర్యాంకు వచ్చింది. ఇతనికి అఖిల భారత ఇంజినీరింగ్ పరీక్ష జెఇఇలోనూ 25వ ర్యాంకు వచ్చింది. తండ్రి సత్యనారాయణమూర్తి మెడికల్ ఏజెన్సీ నిర్వహకుడు కాగా, తల్లి ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌ను భరద్వాజ్ పూర్తి చేశారు. తమ పిల్లాడికి రెండు పరీక్షల్లోనూ మంచి మార్కులు రావడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అగ్రికల్చర్‌లో జిల్లాలో ప్రధాన ర్యాంకు సాధించిన జెరిపోతుల శ్రీవాత్సవరెడ్డి తండ్రి మదన్‌మోహన్‌రెడ్డి, తల్లి భారతి ఇద్దరూ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. షేక్ ఫైజా సమీన్ 30వ ర్యాంకు సాధించింది. ఈమె తండ్రి సలీమ్ బాషా కూడా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.



చెగువేరాకు నివాళులు అర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ఆధిపత్యాన్ని ఎదిరించిన వీరుడు చేగువేరా

జయంతి వేడుకల్లో ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అమెరికా లాంటి అగ్రరాజ్యం ఆధిపత్యాన్ని ఎదిరించి ప్రజల పక్షాన పోరాడిన విప్లవ వీరుడు చేగువేరా అని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ప్రపంచ విప్లవకారుడు, గెరిల్లా యుద్ధవీరుడు చేగువేరా జయంతి కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నాడు నగరంలోని శ్రీసాయి మాస్టర్ మైండ్స్ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు రజిత, జిల్లా సహాయ కార్యదర్శి తరిమెల గిరి, జిల్లా కమిటీ సభ్యుడు శివ మాట్లాడుతూ అమెరికా ఆధిపత్యాన్ని ఎదిరించిన ధీరుడు చేగువేరా అన్నారు. అమెరికా కబంధహస్తాల్లో ఉన్న క్యూబా, బొలివియా దేశాల స్వాతంత్రం కోసం ఉద్యమించిన వీరుడన్నారు. బానిసత్వానికి వ్యతిరేకంగా చేగువేరా చేసిన పోరాటాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో కూడా నియంతత్వ పాలన సాగుతోందని దీనిని నిరసిస్తూ ప్రతి ఒక్కరూ చెగువేరా స్ఫూర్తితో పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, జనార్ధన్, ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రకాంత్, ముస్తఫా, రాజేష్, శివమ్మ, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన వంగడాలతో ప్రయోజనం

ప్రజాశక్తి-అనంతపురం



నూతన వంగడాలను పరిశీలిస్తున్న రాష్ట్ర జీవరాసులు సంరక్షణ సమితి ఛైర్మన్ డాక్టర్ బిఎన్‌కె.రెడ్డి

ఉద్యానవన రైతులకు లాభసాటిగా ఉండే నూతన వంగడాల ఆవిష్కరణకు ఉద్యానవన శాస్త్రవేత్తలు కషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవరాసుల సంరక్షణ సమితి ఛైర్మన్ డాక్టర్ బిఎన్‌కె.రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఉద్యానవన పరిశోధన కేంద్రాన్ని ఉద్యానవన విశ్వవిద్యాలయం బోర్డు మెంబర్ జి.కేశవరెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యానవన కేంద్రంలో జరుగుతున్న పరిశోధనల గురించి శాస్త్రవేత్తలతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమిళనాడు నుంచి తెప్పించిన చింత, పనస, మామిడి నూతన వంగడాలను పరిశోధన కేంద్రంలో నాటారు. ఈ కార్యక్రమములో ఉద్యానవన పరిశోధన కేంద్రం అగ్రానమి ప్రధానశాస్త్ర వేత్త సహదేవరెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త దీప్తి, విమల తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-యాడికి

మండల పరిధిలోని కొట్టాలపల్లి, కొత్తపెండేకల్లు గ్రామాల్లో టిడిపి ఆధ్వర్యంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రెండు గ్రామాల్లో ప్రతి ఇంటికీ టిడిపి నాయకులు వెళ్లి ఆ పార్టీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మినీ మేనిఫెస్టోలోని ప్రతి హామీ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, చుక్కలూరు రామచంద్రారెడ్డి, చరణ్, తాంద్ర విక్రం, విజయ్, రామంజి, రఘురాముడు, నీలకంఠారెడ్డి, గంగరాజు, హరి, రాజా, రఘు, బాలచంద్ర, ఐటిడిపి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆలోచనాశక్తిని పెంచేలా కథలు చెప్పాలి

ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి

ప్రజాశక్తి-అనంతపురం

పిల్లల జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు ఎంతో విలువైనవని, కావున చిన్నారులకు ఆలోచనా శక్తిని పెంచేలా తల్లితండ్రులు కథలు చెప్పాలని ఐడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండలంలో ని రుద్రంపేట పంచాయతీ విమలా ఫరూక్ నగర్, పంతులు కాలనీల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, వారి తల్లులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి పాల్గొని చిన్నారుల తల్లులు పలు ఆరోగ్య సూచనలు చేశారు. చిన్నప్పటి నుంచే పిల్లల తెలివితేటలను వికసింపజేలా తల్లిదండ్రులు వారికి పలు కథలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ధనలక్ష్మి, జయ, ఆంగన్‌వాడి టీచర్లు ప్రమీల, కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన కూరగాయల మొక్కలు అందించాలి

ఉద్యాన అధికారి శైలజ

శింగనమల: నర్సరీ యజమానులు రైతులకు నాణ్యమైన కూరగాయల మొక్కలను అందించాలని ఉద్యాన అధికారి శైలజ సూచించారు. మండల పరిధిలోని నాయనపల్లి క్రాస్ వద్ద ఉన్న కూరగాయల నర్సరీల యూనిట్లను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నర్సరీ యాజమానుడు తప్పనిసరిగా నాణ్యమైన విత్తన నారును రైతులకు అందించాలన్నారు. అలాగే నారు వివరాలు, అమ్మిన రైతుల జాబితా, నారు రకం, ధరల వివరాలను రిజిస్టర్‌లో పొందుపరచాలన్నారు. అనంతరం నర్సరీలోని మొత్తం నారు ఉత్పత్తి వివరాలను తెలుసుకున్నారు. ఆమె వెంట ఉద్యాన సిబ్బంది భార్గవి, నర్సరీ యాజమానులు ఉన్నారు.

ఈఏపీసెట్ ఫలితాల్లో నలంద విజయభేరి

ప్రజాశక్తి-అనంతపురం

ఈఏపీసెట్-2023 ఫలితాల్లో అనంతపురం నలంద జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఇంజినీరింగ్ విభాగంలో ఎం.ప్రజ్ఞశ్రీ 1050వ ర్యాంకు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచిందని ప్రిన్సిపాల్ ఖాజీబాబు తెలిపారు. ఈమెతో పాటు పవన్ కుమార్ రెడ్డి 3781 ర్యాంకు, ఎన్.వర్షిత 8784, జాహ్నవి 9055, ఎన్.దీక్షిత్ కుమార్ 11,486, కె. సమత 11,601, యు.బేబి 14593, కె.గౌతమి 16075, వి. శివ వెంకట సాయి 16654, వి.వెంకట కార్తిక్ 17187, యు.అబుబకర్ సిద్ధిక్ 20534, ఉష 21206, పి.తరుణ్ 24961, బి.సందీప్ 25925, వైటి.నిఖిల్ కుమార్‌రెడ్డి 26370, బి.శ్రీరంగనాథ్ 29745, బి.స్వాతిక -29941, హర్షిత -30817వ ర్యాంకులు సాధించారన్నారు. నలంద కళాశాలకు చెందిన 159 మంది విద్యార్థులు అత్యుత్తమ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి అర్హత సాధించినట్లు తెలిపారు. వ్యవసాయ, ఫార్మసీ విభాగ ఫలితాల్లో నలంద కళాశాలకు చెందిన 18 మంది విద్యార్థులు అత్యుత్తమ వ్యవసాయ కళాశాలల్లో ప్రవేశానికి అర్హత సాధించి నట్లు తెలిపారు. ప్రతిభను కనబరచిన విద్యార్థులను ప్రిన్సిపాల్స్ ఎమ్.ఖాజీబాబు, కె.వినోద్ బాబు, రీజినల్‌హెడ్ కేతినేని మాధవరావు, విద్యాసంస్థల ఛైర్మన్ అట్లూరి విజయబాబు అభినందించారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో నలంద ఉపాధ్యాయులు

రక్తదానంపై అపోహలొద్దు

జిల్లా వైద్యాధికారి వీరబ్బాయి



రక్తదాతల దినోత్సవంలో ప్రసంగిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ కాపు భారతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రక్తదానం ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయొచ్చని జిల్లా వైద్యాధికారి వీరబ్బాయి తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని బుధవారం స్థానిక ఐఎంఎ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్యాధికారితో పాటు అదనపు వైద్యాధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. రక్తం నిర్ధారణ చేసుకుని గ్రూపు తెలుసుకోవడం వల్ల ఎదుటి వారు ఆపదలో ఉన్న సమయంలో రక్తదానం చేసే అవకాశం ఉంటుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని చెప్పారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులూ ఉండవన్నారు. రక్తదానంపై అపోహలు వీడాలన్నారు. రెడ్ క్రాస్ ఛైర్‌పర్సన్ కాపు భారతి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమన్నారు. అందరూ బాధ్యతగా తీసుకుని సంవత్సరానికి రెండు సార్లైనా రక్తదానం చేయడాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రెడ్ క్రాస్ ద్వారా సేకరించిన రక్తంలో 30 శాతం ప్రభుత్వ బ్లడ్‌బ్యాంక్‌కు అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకుకు రక్తదాన శిబిరాలు నిర్వహించి తోడ్పాటు అందించిన రక్తదాతలు, శిబిర నిర్వాహకులను సన్మానించారు. జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరాల్లో రక్తదాన శిబిరాలు నిర్వాహించిన 55 మందికి జ్ఞాపికను అందచేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ డాక్టర్ లక్ష్మణ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పరదేశి నాయుడు, పుల్లయ్య, రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ మనోరంజన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం,అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ : సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. విడపనకల్లు మండల పరిధిలోని హావలిగి గ్రామంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొనగా గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహాశీల్దార్ ఈరమ్మ, ఈఓఆర్డి సత్యబాబు, ఎంపిపి కరణం పుష్పావతి భీమ్ రెడ్డి, సర్పంచి రాజమ్మ, ఎంపిటిసి కళావతి, భరత్‌రెడ్డి, శ్రీరాములు, రమణ, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



నాడు నేడు పనులను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

నాడు-నేడు పనులను వేగవంతం చేయండి

అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్
ప్రజాశక్తి వార్తకు స్పందన

నార్పల : 'ప్రారంభమైన పాఠశాలలు..పూర్తికాని నాడు-నేడు పనులు' శీర్షికన బుధవారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ మహ మ్మద్ రఫీతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ ప్రజాశక్తి వార్తపై స్పందిస్తూ మండలంలోని పాఠశాలల్లో నాడు-నేడు పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని ఎస్ఎస్ఏ ఇంజనీర్‌ని ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నార్పల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు అలాగే మండల పరిధిలోని జంగంరెడ్డి పల్లెలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. సమావేశంలో ఈఓఆర్‌డి లక్ష్మీనరసింహా, ఎంఈఎ కృష్ణయ్య, మండల ఇంజనీర్లు వరప్రసాద్, రవీంద్రనాథరెడ్డి, ఎస్ఎస్ఏ, ఏఈ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సిడిపిఓ భారతి, హౌసింగ్ ఏఈ కొండా భూషణ్, హార్టికల్చర్ అధికారి ఫజుల్ ఉన్నిసాబేగం, డాక్టర్ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు



అమ్మ డెయిరీ లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషశ్రీ చరణ్, జిల్లా ప్రజాప్రతినిధులు

'అమ్మడెయిరీ' ఏర్పాటు అభినందనీయం
వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం
మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో మహిళాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటును అందిస్తోందని అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పునరుద్ఘాటించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు వద్ద రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేసిన తోపుదుర్తి మహిళా సహకార 'అమ్మడెయిరీ'ని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మహిళలు, ప్రజలను ఉద్ధేశించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రసంగించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పాడి రైతులు, మహిళలకు మేలు జరిగేలా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో అమ్మడెయిరీని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ప్రజల కోసం దీనిని ఆయన రూ.20 కోట్ల సొంత నిధులతో ఏర్పాటు చేశారన్నారు. ఇందులో మొత్తం 10 వేల మంది మహిళా సభ్యులు ఉండడం రాష్ట్రంలో ఇదే ప్రథమం అన్నారు. ప్రారంభంలోనే లక్ష లీటర్ల కెపాసిటీతో డెయిరీని ఏర్పాటు చేయడం సామన్యమైన విషయం కాదన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలని ఆకాంక్షించారు.



బహిరంగ సభలో సభలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

చంద్రబాబు రాజకీయంగా శక్తిహీనుడు

చంద్రబాబు నాయుడు రాజకీయంగా శక్తిహీనుడు అయ్యాడని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ఒంటిరి పోరాటం చేయలేక అందిరి సహకారం తీసుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. రాయలసీమకు ఎవరు ఎంత మేలు చేశారన్న విషయం ప్రజలకు బాగా తెలుసన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైసిపి ఒంటరిగానే పోటీ చేస్తుందని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ ఫలాలు వచ్చే ఎన్నికల్లో వైసిపి మరోసారి అధికారాన్ని తెస్తాయన్నారు. అనంతరం జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి అమ్మడెయిరీ లోగాను మంత్రులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీలు వాల్మీకి మంగమ్మ, శివరామరెడ్డి, ఎమ్మెల్యేలు కాపు రామచంద్రారెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పడిపోయిన హాస్టల్ గోడ

పడిపోయిన హాస్టల్ ప్రహరీ

నార్పల : స్థానిక దుగుమర్రి రోడ్డులో ఉన్న ఎస్సీ బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్ ప్రహరీ కొన్ని చోట్ల పడిపోంది. ఉన్న గోడ కూడా కేవలం రెండు, మూడు అడుగుల ఎత్తే ఉండడం, అటువైపే బాత్‌రూంలు ఉండడంతో విద్యార్థినులు కాల కృత్యాలకు వెళ్లాలన్న ఇబ్బంది కరంగా మారింది. రక్షణ గోడ బాగున్న సమయంలోనే కొందరు ఆకతాయిలు బాలికల హాస్టల్లో చొరబడిన సంఘటనలు ఉన్నాయి. దీనికి తోడు హాస్టల్ ప్రాంగణం మొత్తం పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో గదుల్లోకి విష కీటకాలు వస్తాయోమోనని విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రహరీ విషయాన్ని ఆరు నెలల క్రితమే జిల్లా ఉన్నతాధికారులతో పాటు అప్పటి కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని పలువురు విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి వసతి గహం ప్రహరీని నిర్మించడంతో పాటు ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని విద్యార్థినులు తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

సచివాలయం ఉద్యోగిపై దాడి హేయం

పుట్లూరు : సచివాలయం ఉద్యోగిపై దాడి చేయడం హేయమైన చర్య సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి విటి రామాంజనేయులు, సహాయ కార్యదర్శి ఎస్.సూరి, మండల నాయకులు జి.వెంకటచౌదరి మాట్లాడుతూ మండల పరిధిలోని మడ్డిపల్లి గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్ రవితేజపై దాడికి పాల్పడిన వైసిపి నాయకులపై వెంటనే కేసు బుక్ చేసి రౌడీషీట్ ఓపెన్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాలగురయ్య, వెంకట, శేఖర, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, పెద్దయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గుర్తించిన వ్యాధుల సమాచారం పంపండి

అనంతపురం : జిల్లా వ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రతి ప్రయివేట్ ఆసుపత్రి యాజమాన్యం సంక్రమిత, గుర్తింపు పొందిన వ్యాధుల సమాచారాన్ని జిల్లా కేంద్రానికి పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వీరబ్బాయి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ సమాచారం మేరకు గ్రామ, పట్టణ స్థాయిలో వ్యాధుల గుర్తింపు, తీవ్రతను అంచనా వేసి వ్యాప్తిని తగ్గించడం సులభం అవుతుందన్నారు.

జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్



సచివాలయంలో అర్జీలు ఇస్తున్న ఏపీ రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు

2022-ఖరీఫ్‌లో పంటలు సాగు చేసి నష్టపోయిన ప్రతి రైతుకూ పంటల బీమా ప్రకటించి, జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై సంతకాలు సేకరించి బుధవారం స్థానికంగా ఉన్న రెండు సచివాలయాల్లో అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2022-ఖరీఫ్,రబీ పంటల బీమా వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని, 2021 పెండింగులో ఉన్న పంటల బీమా విడుదల చేయాలని, రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచి 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలని, నాశిరకం కల్తీ విత్తనాలను అరికట్టాలని, చీనీ, మామిడి, నిమ్మ మార్కెట్లలో అక్రమాలు, సూట్ తీసుకునే విధానం రద్దు చేయాలని, పెరిగిన సాగు ఖర్చులకు అనుగుణంగా పంటలకు మద్దతు ధర ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరివ్వాలని, సీమకు నష్టం చేసే అప్పర్ భద్ర ప్రాజెక్ట్ అనుమతులు రద్దు చేయాలని, డ్రిప్పు, స్ప్రింక్లర్లపై జిఎస్టి రద్దు చేసి దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు 90% సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి రాము, శివశంకర్, నారాయణ, రామాంజి, శ్రీనివాసులు, బాషా, రాముడు, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పంట బీమా ప్రకటించాలి

శింగనమల: 2022-ఖరీఫ్ పంటల బీమాను వెంటనే ప్రకటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. అనంతరం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో తరిమెల గ్రామ సచివాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆంజనేయులు, సూరి, లక్ష్మీనారాయణరెడ్డి, సుంకన్న, రామాంజనేయులు, శంకర తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో ఉపాధి అవకాశాలు




సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం రూరల్: జీన్స్ ప్యాంట్ల కుట్టు శిక్షణతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చు అని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని 74 - ఉడేగోళం టెక్స్‌టైల్ పార్కులో బుధవారం 30 రోజుల ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉన్నచోటే ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మహిళలు ఇళ్ల నుంచి టెక్స్‌టైల్ పార్క్ కు వచ్చి, వెళ్లేందుకు రవాణా సౌకర్యంతో పాటు మధ్యాహ్నం భోజన వసతిని యూనిట్ల నిర్వాహకులు కల్పిస్తారని చేనేత, జౌళి శాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి శ్రీరంగ అప్పాజీ, అభివృద్ధి అధికారి బసవరాజు, నిర్వాహకులు ఇబ్రహీం ఖలీలుల్లా, ప్రసాద్, ఇబ్రహీం పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని టి.వీరాపురంలో బుధవారం డిడబ్ల్యుఎంఏ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి పంపిణీ చేశారు. వాటర్‌షెడ్ గ్రామాలుగా ఎంపికైన టి.వీరాపురం గ్రామానికి చెందిన 111 మందికి 298, గ్రామదట్లకు చెందిన 149 మందికి 352 వ్యవసాయ పరికరాలను పంపిణీ చేసినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీవిద్య తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లికార్జున, సర్పంచి ఓబుళమ్మ, ఎంపీటీసీ రాజమ్మ, వాటర్‌షెడ్ ఛైర్మన్ మహేష్, రఘునాథ్ రెడ్డి , పంచాయతీ సెక్రటరీ, సచివాలయ, సిబ్బంది పాల్గొన్నారు.

'అలా వచ్చి ఇలా వెళ్తారు..!'

సచివాలయం సిబ్బందిపై ప్రజల మండిపాటు



సచివాలయంలో సిబ్బంది లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

బొమ్మనహాల్ : మండల కేంద్రంలోని సచివాలయంలో సిబ్బంది విధులకు "అలా వచ్చి ఇలా వెళ్తారు" అని ప్రజలు మండ పడుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం 10.30 గంటలకే స్థానిక సచివాలయంలో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఇక్కడ పని చేసే ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి గైర్హాజరు కాగా ఇంజనీర్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, మహిళా పోలీసు సంతకం చేసి వెళ్లిపోయా రు. దీంతో వివిధ పనులపై కార్యాలయానికి కొచ్చిన ప్రజలు సిబ్బంది ఎవరూ సీట్లలో లేకపోవడంతో మధ్యాహ్నం 2 గంటల వరకూ వేచి చూసి ఉసూరుమంటూ తిరిగి వెళ్లారు. మండల కేంద్రంలోనే పరిస్థితి ఇలాగ ఉంటే ఇక గ్రామీణ ప్రాంతాల పరిస్థితి ఏంటని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఒంటరి మహిళ, వలసదారులు ఎవరికీ నేటికీ ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదన్న ఆరోపణలు ఉన్నాయి. సచివాలయాలను పర్యవేక్షించాల్సిన ఎంపిడిఒ, ఈఓఆర్‌డి అటువైపు కన్నెత్తికూడా చూడడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. వారానికోసారి చెత్త సేకరిస్తున్నా, జ్వరాలు ప్రబలినా, డ్రైనేజీలు దుర్గంధం వెదజల్లుతున్నా, చివరి వీధుల్లో విద్యుత్ బల్బులు లేకపోయినా, తాగునీరు సక్రమంగా సరఫరా చేయకపోయినా పట్టించుకునే వారే లేరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబా టులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే 'కాపు'పై పులకుర్తి సర్పంచి ఆగ్రహం

డి.హీరేహాల్ : మండల పరిధిలోని పులకుర్తి గ్రామంలో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వివక్ష చూపడంపై ఆ గ్రామ సర్పంచి దోనప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు.

'మహిళా చేయూత మార్ట్' ను సందర్శించిన శిక్షణ కలెక్టర్



మహిళా మార్ట్‌లో సరుకులను పరిశీలిస్తున్న శిక్షణ కలెక్టర్ సాయి మనోహర్

నార్పల : శిక్షణ కలెక్టర్ సాయి మనోహర్ బుధవారం అడిషనల్ పీడీ ఈశ్వరయ్య, ఏపీఎం తిప్పమ్మతో కలిసి 'నార్పల చేయూత మహిళా మార్ట్ మార్ట్'ను సందర్శించి సరుకుల నాణ్యత, ధరలు, రిజిస్టర్లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్, ఇన్‌పుట్, అవుట్‌పుట్ రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. మార్ట్‌లో వ్యాపార లావాదేవీలు పెంచేందుకు తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం నార్పలలోని బయన్న గ్రామైక్య సంఘం షెడ్యూల్ సమావేశానికి హాజరయ్యారు. సమావేశాల నిర్వహణ, రుణం మంజూరు, తిరిగి చెల్లింపులపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలను పొంది జీవనోపాధి ఏర్పాటు చేసుకుని ఆదాయం పెంచుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టడంలో మహిళా సంఘాల సభ్యులు ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సీసీ పుల్లారెడ్డి, యానిమేటర్లు సురేష్, ఉష, శారద, సోమావతి, తదితరులు పాల్గొన్నారు.

ఎపి ఇఎపిసెట్‌లో 'నారాయణ' జైత్రయాత్ర



అనంతపురం : ఇఎపి సెట్-2023 ఫలితాల్లో ఎపి నగరంలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థుల జైత్రయాత్ర కొనసాగింది. ఎంపిసి విభాగంలో భూపతి నిఖిల్ అగ్నిహోత్రి 126 మార్కులతో 325 ర్యాంకును కైవసం చేసుకోగా, బైపిసి విభాగంలో ఎఎన్. ప్రవీణ్ 121 మార్కులతో 252 ర్యాంకును కైవసం చేసుకుని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. కళాశాలకు చెందిన 96%. విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు అర్హత సాధించగా, ఇందులో వెయ్యి లోపు ర్యాంకు ఇద్దరికీ, 19 మందికి 5 వేల లోపు ర్యాంకు, 66 మందికి 10 వేలు లోపు ర్యాంకు, 193 మందికి 20 వేల లోపు ర్యాంకు, 330 మందికి 30 వేల లోపు ర్యాంకులు సాధించారు. విద్యార్థుల వివరాలు ఎఎన్ ప్రవీణ్ బైపిసి (252), భూపతి నిఖిల్ ఎంపిసి(325), పి.దీక్షితశ్రీ(2153), కె.పార్థీవ్(2284), వి.వెంకట భవదీప్(2649) ర్యాంకులు సాధించిన విద్యార్థులను కోర్ డీన్. బద్రీనాథ్, డీన్.శ్రీనివాసరెడ్డి డిజిఎం వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపల్స్ రవిశంకర్ రెడ్డి, శిఖామణి, హిమబిందు, శ్రీధర్‌బాబు, జయలక్ష్మి, లక్ష్మన్న, ఈశ్వరి, ఏజిఎం హరిప్రసాద్, కేశవరెడ్డి, రాజశేఖర్ రెడ్డి అభినందించారు.

కార్యదర్శి పనితీరుపై విచారణ

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని మెచ్చిరి గ్రేడ్-5 కార్యదర్శిగా పనిచేస్తూ సస్పెండ్ అయిన గ్రేస్ మేరీ పనితీరుపై కళ్యాణదుర్గం డిఎల్‌డివో శంకర్ బుధవారం గ్రామ సచివాలయంలో విచారణ చేపట్టారు. అందులో భాగంగా మేరీ, ఫిర్యాదు చేసిన గ్రామస్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని జిల్లా కలెక్టర్‌కు నివేదించినట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ కొండయ్య, ఈఓఆర్‌డి రఘురాంరావ్, పంచాయతీ కార్యదర్శి హేమంత్ రాజ్ ఉన్నారు.

నాడు-నేడు పనులను పూర్తి చేయండి

పుట్లూరు: స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను బుధవారం ఎంపిడిఒ యోగానందరెడి, తహశీల్దార్ మోహన్ కుమార్ పరిశీలించారు. నాడు-నేడు కింద అదనంగా 8 తరగతి గదులు మంజూరు కాగా వాటిలో నాలుగు పూర్తి కావచ్చా యని, మిగిలిన వాటిని కూడా త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. వారి వెంట ఈఓఆర్డి ఆనంద ప్రసాద్, హౌసింగ్ ఏఈ లోకేష్, వీఆర్వో వెంకటనారాయణ, ఎస్ఓ సులోచన, అసిస్టెంట్ ఇంజనీర్, తదితరులు ఉన్నారు.

బడి బ్యాగులు పంపిణీ

గుమ్మఘట్ట : మండల పరిధిలోని కెపి దొడ్డి గ్రామం ఎంపీయూపీ పాఠశాలలో బుధవారం సర్పంచి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూలు బ్యాగులు, దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ సీఎం జగన్ ప్రయివేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులను ఏర్పాటు చేసి విద్యార్థులు భవితకు దోహదపడ్డారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు గోపాల్, రఘు, ఈరన్న, కామాక్షి, వైస్ సర్పంచి జీ.రమేష్, స్కూల్ కమిటీ అధ్యక్షులు బి.రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

గుత్తి : గుంతకల్లు పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన హనుమంతు ఆటో డ్రైవర్. ఆయన భార్య జ్యోతికి గతంలో గుండె ఆపరేషన్ జరిగింది. ఇటీవల రెండు కిడ్నీలు ఫెయిల్ అవడంతో గుత్తికి చెందిన బండల రామాంజనేయులు, తాడిపత్రికి చెందిన రాజారాం, గ్రానైట్ దివాకర్, అకౌంటెంట్ చిన్ని, అల్లా బకాష్, జెమినీ సురేష్, గుంతకల్లు వెంకటేష్, లైన్‌మేన్ ప్రసాద్, పీకే చెరువు రామాంజనేయులు వైద్య ఖర్చుల కోసం రూ. 22 వేలు అందజేశారు. కార్యక్రమంలో గుత్తి మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్ నాయుడు, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన్ ప్రసాద్ పాల్గొన్నారు.

వైసిపి బైక్‌ర్యాలీ

ఆత్మకూరు : తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం ఆత్మకూరు వైసిపి యూత్ అధ్యక్షుడు గూలి కొండారెడ్డి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం అధ్యక్షులు దుబ్బ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీగా అనంతపురం తరలివెళ్లారు.

మెడికోల రక్తదానం స్ఫూర్తిదాయకం



రక్తదానం చేసిన మెడికోలు

అనంతపురం : ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని వైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, యూత్ రెడ్ క్రాస్ వింగ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల రక్తనిధి కేంద్రంలో వైద్య కళాశాల మెడికోలతో రక్తదాన శిబిరం నిర్వహించారు. 2022వ బ్యాచ్ ఫ్రెషర్ మెడికోలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయడం స్ఫూర్తిదాయకమని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శ్రీదేవి, సూపరింటెండెంట్ ఆచార్య రఘునందన్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశినాయుడుతో సహా వైద్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రక్తదానం చేశారు. పరదేశి నాయుడు మాట్లాడుతూ అవసరమైన వ్యక్తికి రక్తం అందించడంలో మా విద్యార్థులు ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మి, టెక్నీషియన్లు కిరణ్, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్ల 'కాపు' పనితీరుపై టిడిపి ఛార్జిషీట్



ఎమ్మెల్యే 'కాపు' పనితీరుపై ఛార్జ్‌షీట విడుదల చేస్తున్న కాలవ

రాయదుర్గం: నాలుగేళ్లుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి రూ. 249 కోట్ల అక్రమార్జన కు పాల్పడినట్లు టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. నాలుగేళ్ల కాపు పనితీరుపై టిడిపి రూపొందించిన ఛార్జిషీట్‌ను బుధవారం స్థానిక టిడిపి కార్యాలయం లో కాలవ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 16 అంశాలపై ఈ ఛార్జిషీట్‌ను రూపొందించామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో కాపు విఫలమయ్యారన్నారు. కృష్ణా జలాల ఎత్తిపోతల పథకం ఒక్క అడుగూ ముందుకు కదల్లేదు అన్నారు. ఉంతకల్లు రిజర్వాయర్ ఊసే లేదన్నారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు అటకెక్కాయన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక కాపు అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కాలవతో పాటు నాయకులు నాగరాజు, పురుషోత్తం, హనుమంతరెడ్డి, మహబూబ్ బాషా, ప్రశాంతి, భారతి, తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అంతర్ రాష్ట్ర దొంగలముఠా అరెస్టు

రూ. 3.45లక్షలు స్వాధీనం



అంతర్ రాష్ట్ర దొంగలను చూపిస్తున్న పోలీసులు

కళ్యాణదుర్గం: పలుప్రాంతా ల్లో చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను కళ్యాణదుర్గం పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు బుధవారం డీఎస్పీ శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 1, 9వ తేదీల్లో పట్టణంలోని ఎపిజిబి, యూనియన్ బ్యాంక్‌ల వద్ద డబ్బులు డ్రా చేసి వెళ్తున్న వారిని దొంగలు మభ్యపెట్టి రూ. 3.45లక్షల నగదు ఎత్తుకెళ్లారన్నారు. బాధితులు రవి, శంకరయ్య చేసిన ఫిర్యాదు మేరకు ప్రత్యేకబృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టామన్నారు. పలుప్రాంతాల్లో ఇదేలా చోరీలకు చేపడుతున్న పి.వినోద్, కే.సుబ్రహ్మణ్యం, తులసీధర్, పి.రమేష్ కళ్యాణదుర్గం మారుతీ వే బ్రిడ్జ్ సమీపంలో సంచరిస్తున్నట్లు గుర్తించి అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరస్తున్నట్లు తెలిపారు. అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన సీఐ తేజోమూర్తి, ఎస్‌లు నాగమధు, సుధాకర్, యువరాజు, మరో 20 మంది సిబ్బందిని అభినందించారు. పట్టణంలోని బ్యాంకులు, దుకాణదారులు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ సూచించారు.

స్కార్పియోను ఢీకొన్న ఇసుక లారీ

పెద్దపప్పూరు : మండల పరిధిలోని తబ్జుల గ్రామ సమీపంలో బుధవారం తృటిలో పెద్ద ప్రమాదం తపింది. స్థానికుల కథనం మేరకు.. తాడిపత్రి నుంచి అనంతపురం వెళ్తున్న స్కార్పియో వాహనాన్ని పెద్దపప్పూరుకు వస్తున్న ఇసుక లారీ ఢీకొనడంతో ముందు భాగం బాగా దెబ్బతింది. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదంలో జరగకపోవడంతో అంతరూ ఊపిరిపీల్చుకున్నారు. అయితే ఈ మార్గంలో ఇసుక లారీలు అడ్డూ అదుపూ లేకుండా అతివేగంగా రాకపోకలు సాగించడం వల్లే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు మండ పడుతున్నారు. ఇకనైనా పోలీసులు మేల్కొని ఇసుక లారీ డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేయాలని రహదారి పొడవు ఉన్న గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కారు బోల్తా.. ముగ్గురికి గాయాలు

పెద్దపప్పూరు : పెళ్లికి వెళ్లి తిరిగి వస్తూ మార్గమధ్యలో మండల పరిధిలోని ముచ్చుకోట గ్రామ కొండల్లో బుధవారం కారు అదుపుతప్పి బోల్తా పడింది. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. యాడికిలో వివాహానికి హాజరై తిరిగి అనంతపురం వెళ్తుండగా ముచ్చుకోట కొండల్లో ఉద యం కారు బోల్తా పడింది. ఈ సంఘటనలో ముగ్గురు గాయపడగా స్థానికులు హుటాహు టిన ప్రయివేటు వాహనంలో అనంతపురం తీరలించారు. ఒకరి పరిస్థితి విషయంగా ఉండడం తో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తీసుకుపోయినట్లు సమాచారం. మెహరాజ్ కారు డ్రైవింగ్ చేస్తూ కునుకు తీయడంతోనే కారు ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది.

రోడ్డుపై నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు



బొమ్మనహాల్‌లో ఆగిపోయిన ఆర్టీసీ బస్సు

బొమ్మనహాల్ : మండలం మీదుగా బళ్లారికి వెళ్లే ఉరవకొండ డిపో ఆర్టీసీ బస్సు స్థానిక మారుతీనగర్‌లో ఉన్నట్టుండి ఆగిపోయింది. ఆ సమయంలో బస్సులో 50 మంది ఉన్నారు. బళ్లారికి వెళ్తుండగా సాయంత్రం 6 గంటల సమయంలో బస్సు ఆగిపోయింది. దీంతో బొమ్మనహాల్ మీదుగా బళ్లారికి వెళ్లే రూట్‌లో కండీషన్‌లో ఉన్న బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ పిల్లలతో ర్యాలీ

గుత్తి: మండల పరిధిలోని బేతాపల్లి గ్రామంలో బుధవారం అంగన్వాడీ సూపర్‌వైజర్ ప్రియాంక ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు మంజుల, లలిత 'జన భాగీ దారీ' కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. తల్లుల సమూహాలు ఏర్పాటు చేసి పిల్లలకి ప్రతిరోజు అంగన్వాడి కేంద్రంలో చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమం లో సచివాలయ ఉద్యోగి హసీన, ఎంఎస్ కె.శ్రీగంగ, ఏఎన్ఎం శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

రైతుభరోసా కోసం ఆర్‌బికెలను సంప్రదించండి

గార్లదిన్నె: వివిధ కారణాలతో వైఎస్ఆర్ రైతు భరోసా డబ్బులు జమ కాని రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాను సరిచేసుకుని రైతు భరోసా కేంద్రంలో సిబ్బందిని కలిసి అందజేయాలని ఏఓ సోమశేఖర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో 286 మంది రైతులకు వివిధ కారణాలతో సొమ్ము అకౌంట్లో జమ కాలేదని తెలిపారు. అలాగే యూరియా, డిఎపి, కాంప్లెక్సు ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో ఉన్నాయని కావాల్సిన రైతులు తీసుకెళ్లాలన్నారు.

టవర్‌క్లాక్ బ్రిడ్జికి కృష్ణదేవరాయల పేరు పెట్టాలి

అనంతపురం : నగరంలో నూతనంగా నిర్మించిన టవర్ క్లాక్ ఓవర్ బ్రిడ్జికి కృష్ణదేవరాయలు పేరు పెట్టాలని రాయలసీమ బలిజ మహాసంఘం నేతలు డిమాండ్ చేశారు. రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులు పాములరాయి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు కొనేటి సాయి ప్రసాద్, కృష్ణ, సూర్యనారాయణ బుధవారం నగరంలో విలేకరుల సమావేశంలో మట్లాడారు. రాయలసీమ అంటేనే అలనాటి కృష్ణదేవరాయల పరిపాలన, ఆలయాలు, కట్టడాలు గుర్తుకొస్తాయన్నారు. కావున బ్రిడ్జికి కృష్ణదేవరాయులు పేరు పెడితే ఆయనకు సముచిత గుర్తింపు ఇచ్చినట్లు అవుతుందని గుర్తుచేశారు.

జగనన్న పాలనలోనే విద్యాభివృద్ధి

నార్పల : జగనన్న పాలనలోనే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధి జరుగుతోందని జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ నాగరత్నమ్మ పేర్కొన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో బుధవారం ఆమె విద్యార్థినులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి నాగేశ్వరరావు, సర్పంచి మున్నీల సుప్రియ, బండ్లపల్లి ఎంపిటిసి సభ్యులు గొల్ల శంకర్‌యాదవ్, ఎస్ఓ నిర్మల, సిబ్బంది, విద్యార్థులు వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చేగువేరా ఆశయ సాధనకు కృషి చేద్దాం

గుంతకల్లు : విప్లవకారుడు చేగువేరా ఆశయాల సాధనకు కృషి చేద్దామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దాసరి చరణ్ కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఐటిఐ కళాశాలలో బుధవారం విద్యార్థుల మధ్య ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేగువేరా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి విముక్తి కోసం, భౌగోళిక సరిహద్దులతో సంబంధం లేకుండా అమెరికన్ సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా ఆఖరి క్షణం వరకు పోరాడిన ధీరుడు చేగువేరా అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ప్రతాప్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, చందు, భీమా, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై ఛార్జిషీట్ విడుదల చేయాలి : ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం : టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తనపై కాకుండా వారి పార్టీ అధినేత చంద్రబాబుపై ఛార్జిషీట్ విడుదల చేయాలని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి బుధవారం ఓ వీడియో ప్రకటనలో హితవు పలికారు. 2014 ఎన్నికలకు ముందు అనేక హామీలిచ్చి ప్రజలను మోసం చేసినందుకు, సొంత మామను వెన్నుపోటు పొడిచినందుకు చంద్రబాబుపై ఛార్జిషీట్ విడుదల చేయాలన్నారు. రాయదుర్గం మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 40 కోట్ల విద్యుత్ బిల్లు బకాయి పెట్టి వెళ్లిన కాలవపై, జన్మభూమి కమిటీలపై ప్రజలు 2019లేనే ఛార్జిషీట్ వేసి కాలవను, చంద్రబాబును ఇంటికి పంపారన్నారు. టిడిపి నాయకులను ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరని, వారు అభాసుపాలు కాక తప్పదని కాపు పేర్కొన్నారు.